# ముకుచుకు మూటగాపాత

రామం, సుందరం, గోపాలం, శేఖరం నలుగురూ పార్కులో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. అందరూ బియ్యే పరీక్షకు క్రిందటి మార్చిలో హాజరైనారు.

రా : ఏంరా, జూన్ నెల రెండోవారం కూడా అయిపోవచ్చింది. ఇంకా రిజల్ట్సు రాలేదే ?

సుం : వస్తయిలేవోయి. ఇవ్వాళ కాకపోతే రేపొస్తయి అంత అదుర్దా దేనికి ?

గో : అవును లేరా నీకా దుర్దాయేమిటి, మాకుగాని. ఫస్టుక్లాసులో వస్తానని ఆ పరీక్షనాడే డంకామీద దెబ్బకొట్టి చెప్పావు

సుం : మీరుమాత్రం తక్కువ తిన్నారా? ఫస్టుక్లాసులో కాకపోతే సెకండుక్లాసు ఖాయంగదా ?

శే : అవును లేండోయి మీదంతా కడుపునిండిన బేరము రిజల్ట్సు ఎప్పుడొచ్చినా మీ కిబ్బందిలేదు. బియ్యే డిగ్రీ చేతిలో పట్టుకొని ఉద్యోగంకోసం దేబిరించాల్సింది నేనొక్కడినే గదా !

గో : శేఖరం నీకేమిటోయి నిక్షేపంగా మంచి పర్సనాలిటీ నువ్వూను. నిన్ను పిలిచి ఇవ్వరుటోయి ఉద్యోగం.

శే నీనోటి వాక్కున ఉద్యోగం పిలిచే ఇవ్వాలిగా నేనీ నోటినిండా పంచదార పొయ్యనూ ?

రా : వెధవ పంచదార ఎవరిక్కావాలి ? జిలేబి, లడ్డూ, మైసూరుపాకు, ఇన్నుంటే పంచదారేమిక్కావాలీ? అయినా ఉద్యోగం రాంగానే వదిలిపెట్తామూ, నాలుగయిదు టీపార్టీలన్నా, నీచేతిమీద జరగనియ్యంది ?

సుం : వెధవ టీపార్టీ లేమిటిరా? సినిమా అండ్ టీపార్టీ అడగాలి గాని ?

శే : అబ్బో గొంతెమ్మ కోరికలు చాలా ఉన్నయ్యే. సరే మీకు టీపార్టీలే, కావాలో, సినిమాపార్టీలే కావాలో అన్నీ లిస్టురాసి ఉంచండి, ఫండ్సునుబట్టి బడ్జెట్టు శాంక్షను చేస్తా. నా ఒక్కడిచేత ఖర్చు చేయిస్తే మిమ్మల్నిమాత్రం నే వదిలిపెడతానూ ? ఏంరా, రామం నీకు గ్రూపులో ఏక్లాసు వస్తుందని నీ అభిప్రాయం ?

రా : కనీసం సెకండుక్లాసు *Expect* చేస్తున్నానోయ్. ఏంరా శేఖరం ఏం ఉద్యోగం చేద్దామని నీ ఉద్దేశ్యం ?

శే ఒక ఉద్యోగమనేమిటి ? దేంట్లో ఛాన్సు దొరికితే దాంట్లో దూరటమే ? మనకు ఛాయిస్ కూడా ఒకటేడ్సింది ?

నలుగురు స్నేహితులూ దాదాపు రెండు దశాబ్దాలు చూసారు వారి విద్యార్థి దశ ఇప్పుడే ముగిసింది. జీవితంలోకి అడుగు పెట్టబోతున్నారు. శేఖరంతప్ప మిగతా ముగ్గురూ, కాస్తో కూస్తో, వెనక ఉన్న

రచన:

## 'శ్రీ రాగి'

వారు. వారు ఉద్యోగం చేసినా, చెయ్యకపోయినా, దిగులు లేదు. శేఖరంతండ్రి, చదువుకోసం తాతలనాటి ఆస్తి అంతా పోగా మిగిలిన అర ఎకరం ఆ సంవత్సరపు ప్రారంభములో తెగనమ్మాడు. బియే ప్యాసయిన తర్వాత యేదయినా ఉద్యోగం దొరక్క పోతుందా అనే ధీమాలో ఉన్నాడు. ఆయనకు శేఖరం ఒక్కడే కొడుకు వేరే సంతానం లేదు అప్పటికే, ఆస్తి లేకపోయినా పిల్లవాడు చదువుకొంటున్నాడు, అని సంబంధాలు వస్తున్నయి. ఏదో ఒక ఉద్యోం దొరికితే, వివాహం కాస్తా అయిందని సిద్ధామని శేఖరంతండ్రి ఆలోచించాడు.

తరువాత నాలుగు రోజులకు రిజల్ట్సు పడ్డయ్యి సుందరం గ్రూపులో ఫస్టు క్లాసులో వచ్చాడు. శేఖరం, రామం' గోపాలం కూడా ప్యాసయినారు థర్డు క్లాసులో

శేఖరం ఉద్యోగం కోసం తన వూరిలో అన్ని ఆఫీసులూ తిరిగాడు కొన్ని ఆఫీసులలో టెంపరరీ ఖాళీలు ఉంటే అప్లికేషన్లు పెట్టాడు గాని రికమెండేషను లేని అప్లికేషను లాభం లేదని త్వరలోనే గ్రహించాడు. ఎటొచ్చీ సర్వీసు కమీషనొకటుంది. ఆ పరీక్షకు హాజరైనాడు. ఎలాగో సెలెక్టయినాడు రెవన్యూ డిపార్టుమెంటుకు మరి మూడు నాలుగు నెల్లలో అపూరి తాలూకా ఆఫీసులోనే తనకి ఉద్యోగం యిచ్చారు. కొడుకుద్యోగి అయినాడని తండ్రి సంతోషించాడు. వచ్చిన సంబంధాలలో యేదో ఒకటి చూసి, ఆ వివాహం కాస్తా అయిం దనిపించాడు. శేఖరం ఆదర్శ భావాలు కలవాడు. కట్నం దమ్మిడీకూడా అడగలేదు. మామగారే తన యిష్టమువచ్చినంత డబ్బు కట్నం క్రింద ఇస్తానన్నాడు. శేఖరం అది కూడా తీసుకోలేదు. ఆ డబ్బు పెట్టి మామగారు తన కూతురికి నగలు చేయించాడు.

శేఖరంకి క్రొత్తలో గుమాస్తా నౌకరి కొంచెం కష్టం అనిపించింది ఒక్క టేవర సగ పదకొండు గంటల నుంచి అయిదు గంటల దాకా కుర్చీలో మెషినులాగ కూర్చొని పని చేసేటప్పటికి మొదట్లో నడుము నొప్పి పట్టేసి కొంచెం అవస్థ పడ్డాడు. కాలక్రమేణా చాకిరీకి అలవాటు పడ్డాడు

శేఖరం ఉద్యోగంలో ప్రవేశించటం మరొక టెంపరరీ గుమాస్తా ఉద్యోగం ఊడటం ఆ నాడే జరిగినయి. తన పొట్ట కోసం యింకొకని పొట్ట కొట్టాల్సొచ్చింది. తనేం చేస్తాడు? అతని ఉద్యోగం పోతుందని తన కాళ్లదగ్గర కొచ్చిన ఉద్యోగం కాల తన్నగలడా? అంత త్యాగానికి మన దేశపు యువకులు ఇంకా అలవాటు పడలేదు.

అతను తన సీటులో ఉన్న ఫైల్సు పెండింగు పేపర్సు ఛార్జీ వప్పగించి వెళ్లిపోయినాడు మూడు నాలుగు రోజులు వరసగా కూర్చొని ఫైల్సు కాగితాలు చదవటమే సరిపోయింది. కాని మొదటిరోజున అంతా గందరగోళంలా ఉంది. తన బియ్యే పరీక్షకూ, ఆ కాగితాలకూ, ఆకాశానికీ, భూమికీ ఉన్నంత తేడా ఉంది. తోడి

పర్గాల్

పెద్దలకైనా, పిల్లలకైనా నులిపురుగు కడుపున చేరిన కడుపు నొప్పి, నిద్రలేమి, అరుచి, నోట దుర్వాసన, నిరుత్సాహం, నిస్సత్తువ ఇట్టివి కలుగును ఈ క్రిమిని పోగొట్టి పేగులను శుభ్రపరచి పర్గాల్ గ్యారంటీగా సుఖమిచ్చును

సీసా 1-కి 1-0-0 వి పి. ఖర్చువేరు

కౌండిన్య డిపో, కృష్ణాపురం - అక్బరాబాద్ పోస్టు - మద్రాసు 24.

గుమాస్తాలను తెలియని పేపర్లను గురించి అడిగాడు. కాని ఒక్కడూ నోరు తెరిచి ఇది ఫలానా, ఇది ఇట్లా చెయ్యాలి, అని చెప్పిన పాపాన పోలేదు.

రోజూ ముప్పది నలుబది కాగితాలు వచ్చి పడుతున్నాయి. అవన్నీ ఏం చెయ్యాలో తనకేం బోధపడటం లేదు. హెడ్ గుమాస్తా, శేఖరం వంక చూసి "ఏంటయ్యా బియ్యే ప్యాసయినానంటావు? యిదేనా నీ తెలివి? ఆ మాత్రం పని తెలియని వాడివి ఉద్యోగం ఎందుకు నీకు? చూడు ఆపాడ్ను చూడు? అవన్నీ నే చూసుకోవాలి? క్రొత్తగా వచ్చిన ప్రతి వాడికీ పని నేర్పుతుంటే నా పని అయినట్టే. అయినా ఈ కాలం కుర్రాళ్లతో ఇదే చావు. బియ్యేలు ప్యాసవుతారట బియ్యేలు. ఒక చిన్న డ్రాఫ్టు రాయలేరు? ఎందుకొచ్చిన బియ్యే డిగ్రీ?" అని నోరు చప్పరించాడు.

ఈ మాటలకు శేఖరానికి చాలా కోపం వచ్చింది. కాని యేం చేస్తాడు? మీరన్నది తప్పంటే, ఉద్యోగం ఊడకొడతారేమో? అయినా ఈ హెడ్ గుమాస్తా మొట్టమొదటి రోజున పని నేర్చుకునే ఉద్యోగంలో చేరాడు కామోసు. ఎవరూ చెప్పందే క్రొత్తఆఫీసులోని పని యెట్లా తెలుస్తుంది?

తాసీల్దారు మొదటివారంలోనే శేఖరాన్ని పిలవమన్నాడు తన రూములోకి. శేఖరం ఎదురుగా తాసీల్దారు రూములోకి వెళ్ళి నమస్కారంచేసి, ఆయన టేబిలు మీద చేతులు వేసి నిలబడ్డాడు.

"ఏమయ్యా, పనేమన్నా చేస్తున్నావా లేదా? నీ దగ్గరనుంచి ఒక్క కాగితం యింతవరకు రాలేదే? అదేమిటి బల్లమీద చేతులు పెట్టావు? *Manners* తెలీదా యేం? దూరంగా నిల్చో!" అని అదలించాడు కుర్చీలో కూర్చొన్న తాసీల్దారు.

తాసీల్దారు అదలింపుకు శేఖరం చాలా ఖిలయి, బల్లమీద చేతులు తీసి దూరంగా నిల్చొన్నాడు

"కాగితాలు చూస్తున్నాను సార్. పని యిప్పుడిప్పుడే తెలుస్తున్నది." అని మెల్లగా జవాబిచ్చాడు.

"జాగ్రత్తగా పని నేర్చుకో. కాయితాలన్నీ రెండుమూడు రోజులలో జవాబు వ్రాసి పట్టుకురండి."

"అలాగే సార్" అన్నాడు శేఖరం.

"ఇక మీరెళ్లి పని చూసుకోండి" అన్నాడు తాసీల్దారు.

'బ్రతికాంరా బాబూ' అనుకొని శేఖరం రూము యివతలకు వచ్చి తన సీటులో కూర్చొని పని చూసుకొంటున్నాడు.

ఎలాగయితేనేం శేఖరం క్రిందా మీదా పడి రెండు నెలలలో పని తుణ్ణంగా నేర్చుకున్నాడు. లంచం తీసుకోటం తప్పని మొదటినుంచీ శేఖరం ఉద్దేశ్యం. అనేక విషయాలలో పార్టీలు అతనికి డబ్బియ్యబోయినారు కాని అతను తీసుకోలేదు. తాలూకాఫీసు గుమాస్తా, లంచం తీసుకోకపోవటం పార్టీల కాశ్చర్యం కలిగించింది. ప్రతి గుమాస్తా, ప్రతివాడినీ పీడించి డబ్బు గుంజుతుంటే, శేఖరం ఇచ్చినా తీసుకోకపోతే ఆశ్చర్యం కలగదూ మరి? తోడిగుమాస్తాలు ఏదో పని వంక పెట్టుకుని రోజూ తాసిల్దారుయింటికి వెళ్లి దర్శనంచేసుకొంటూ ఉంటారు. శేఖరానికది గిట్టదు. శుష్క నమస్కారాలు, నక్క వినయాలూ దేనికంటాడతను. తన పని తాను సవ్యంగా చూసుకుంటూ ఉంటే అధికార్లేం చేస్తారనే తరహా అతనిది. అతను సరిగా ఆఫీసుకు పదకొండుగంటలు కొట్టుతుండగా వస్తాడు. అక్కడినుంచీ కుర్చీకి అంటుకుని అయిదు గంటలదాకా వంచిన తల ఎత్తకుండా తన పని చేసుకుపోతాడు. తోటి గుమాస్తాలతో అవసరమయితే తప్ప మాట్లాడడు. అయిదు గంటలు తాలూకాలో కొట్టినతర్వాత ఇంక ఆఫీసులో ఒక్క నిమిషంకూడా ఉండడు. తాసీల్దారు కచేరీ నుంచి ఇంకా వెళ్లకపోయినా అతను లెక్క చేయడు.

హెడ్ గుమాస్తా, తోటి గుమాస్తాలలాగే పూర్వకాలపువాడు. బూజుపట్టిన భావాలు అతనిలో నాటుకొని ఉన్నాయి. బానిసత్వం పూర్తిగా అతని ప్రతి రక్తనాళంలోనూ అతి వేగంగా ప్రవహిస్తూ ఉంటుంది. తాసీల్దారు ప్రశ్నల కాయన 'చిత్తం'తో జవాబిస్తాడు. 'అండి' లేనిది వాక్యం పూర్తి గాదు. చేతులుకట్టుకుని నిలబడతాడు ఆఫీసరు ముందు. నిండుగా తలగుడ్డ చుడతాడు. చక్కగా మొహాన తిలకం దిద్దుతాడు. నీరగాయధోవతి బిళ్లగోచితో బిగిస్తాడు. పాత, చిరిగిన బొంతకోటొకటి తగిలించుకొంటాడు చొక్కామీద. ఆ అవతారంలో అతనిని చూస్తే వేరే గంగిరెద్దుని చూడనవసరంలేదు. ఆఫీసరుముందు ఎంత వినయం చూపిస్తాడో తనక్రింద గుమాస్తాల మీద అంత అధికారం చూపిస్తాడు. అతనికి మిగతా గుమాస్తా లందరూ బెదుర్తారు శేఖరం తప్ప. అందుకే శేఖరాన్ని చూస్తే హెడ్ గుమాస్తాకి కన్నెర్ర. ఆఫీసరు యింటిపను లందుకోటంలో అతని తర్వాతే ఎవరైనా.

'హెడ్ గుమాస్తాగారూ, ఇవ్వాళ మా అమ్మాయిని ఫలానా స్కూలులో చేర్పించండి' అంటే నిముషంలో ఆపని ముగించుకొస్తాడు. ఆఫీసరుయింట్లో ప్రతి శుభకార్యానికీ మేనేజిమెంటు అతనిదే.

శేఖరాన్ని చూస్తే గిట్టకపోవటానికి, ఇంకొక కారణం కూడా ఉంది. మిగతా గుమాస్తా లంతా, తృణమో పణమో సంపాదించుకొని, దాంట్లో కొంత హెడ్ గుమాస్తాకు భాగం యిస్తారు. శేఖరం అసలు లంచమే తీసుకోకపోతుంటే హెడ్ గుమాస్తాకు భాగం ఎక్కడనుంచి తెచ్చి యిస్తాడు? హెడ్ గుస్తాకు అందువల్ల తనకు



వచ్చే రాబడిలో కొంత తగ్గినట్టే కదూ! మరి ఇంకా ఆయనకు కోపం వచ్చిందంటే ఎందుకురాదు? ఆయన సమయంకోసం ఎదురు చూస్తున్నాడు. ఆఫీసు కాగితాలలో ఎక్కడన్నా దొరుకుతాడేమోనని చూశాడు. కాని లాభం లేకపోయింది. శేఖరం తన బల్లమీద పెండింగు పేపరంటూ ఉంచేవాడు కాదు.

ఒక రోజున శేఖరం అయిదుగంటలకు ఆఫీసునుంచి సూటిగా పార్కుకు వెళ్లి కూర్చున్నాడు రేడియో వింటూ. అప్పటికింకా తాసిల్దారు ఆఫీసులోనే ఉన్నాడు.

హెడ్‌గుమాస్తా ఇదే అదనుకొన్నాడు. ఉదయమే వచ్చిన టపాలో ఒక అర్జంటు పేపరు శేఖరానికి యియ్యవలసింది యివ్వకుండా తన దగ్గరే పెట్టుకొన్నాడు.

తాసీల్దారు ఇంటికి వెళ్లబోతూ, ఆ అర్జంటు కాగితానికి జవాబు వ్రాసారా” అని హెడ్‌గుమాస్తాని అడిగాడు.

‘లేదుసార్. ఆ కాగితం శేఖరంగారిది. ఉదయమే ఆ కాగిత మతనికి పంపించాను సమాధానం రాయమని.’ అన్నాడు హెడ్ గుమాస్తా చేతులు నలుపుకుంటూ

‘మరెందుకాయన రిప్లైయి వ్రాయలేదు?’ అని తాసీల్దారు ప్రశ్నించాడు.

“ఏమోసార్? రెండుసార్లు నేనతనికి జ్ఞప్తి కూడా చేశాను. ఆయన నన్ను లక్ష్యపెట్టలేదు. అయిదు గంటలు కొట్టగానే ఆఫీసునుంచి వెళ్లిపోయినాడు!” అన్నాడు తాసీల్దారు వంక చూసి.

‘అర్జంటు కాగితమంటే అంత నిర్లక్ష్యమా?’ అని ఉగ్రుడైనాడు తాసీల్దారు.

శేఖరం ఎక్కడున్నా వెతికి తీసుకు రావలసిందని జవాన్ను పంపించాడు తాసీల్దారు. శేఖరంయిల్లు, ఆ పరిసరప్రాంతాలు జవాను చూశాడు కాని శేఖరం ఎక్కడా

నుపించలేదు. జవాను పార్కుకు వెళ్ళాడేమోనని పార్కుకు వెళ్లి చూస్తే, శేఖరం పార్కులో రేడియో వింటూ కూర్చున్నాడు.

"రండి సార్! మిమ్మల్ని అర్జంటుగా పిలుచుకు రమ్మన్నారు తాసీల్దారుగారు"

"ఏమంత కొంపమునిగిందింతలో? ఇప్పుడేగదా నేను ఆఫీసునుంచి వస్తున్నది" అన్నాడు శేఖరం ఆశ్చర్యంతో.

"ఏమో సార్, నాకేమీ తెలీదు. మిమ్మల్ని అర్జంటుగా పిలుచుకు రమ్మన్నారు వస్తారా, రారా" అని కొంచెం దబాయింపుగా అన్నాడు.

శేఖరం ఒక క్షణంసేపు ఆరోజు తనకు టపాలో వచ్చిన కాగితాలను జ్ఞప్తికి తెచ్చుకొన్నాడు. వానిలో ముఖ్యమయినవాటికి కాగితాలు వ్రాసే, తనిటొచ్చాడు. మరి యింక తనను తాసీల్దారు అర్జంటుగా రమ్మన్న కారణ మేమయి ఉంటుంది? అతని బుర్రకు ఎంత ఆలోచించినా స్ఫురించలేదు.

విధిలేక బలవంతంగా కాళ్లీడ్చుకొంటూ జవానుతో తాలూకాఫీసు చేరాడు. గుండెలో దడదడగా వుంది.

ఆఫీసులో అడుగు పెట్టగానే, హెడ్ గుమాస్తా, భీకరాకారంతో కళ్లెదుట కనుపించాడు.

"ఏమయ్యా, ఉదయం నేను యిచ్చిన ఆ అర్జంటు కాగితం అలా బల్లమీద వదిలి పెట్టిపోతే యేమనుకొన్నావు? ఆ కాగితానికి సమాధానం ఈనాడే పోవాలని నే చెప్పలేదూ? ఇపుడు తాసీల్దారుగారు, దానికి జవాబు పోలేదని చిందులు తొక్కుతున్నారు. యేం జవాబు చెప్తావో, పోయి చెప్పుకో." అని హెడ్ గుమాస్తా పిడుగులు పడ్డట్టుగా అరిచాడు.

శేఖరానికంతా అయోమయంగా వుంది. దారీ, తెన్నూ తెలియటంలేదు.

"అదేం కాగితమండీ? అది చెప్పకుండా అనవసరంగా రూటలంటూ రెందుకు?" అని ఎలాగో ఊపిరి తిప్పుకొని అడిగాడు.

"ఇంకా యేం తెలీనట్లు మాట్లాడతావేమయ్యా అయిదు గంటలకే ఆఫీసునుంచి ఉడాయించి," అని కసిరాడు.

"..........."

"అట్లా నిల్చుంటావేం? నీ బల్లమీద చూడు, ఆ కాగితం లేదూ?" అని రెట్టించాడు హెడ్ గుమాస్తా.

శేఖరం తన బల్లదగ్గర కెళ్లి చూశాడు. పైన ఒక కాగితం పేపరు వెయిట్ క్రింద పెట్టిఉంది. అది చేతిలోకి తీసుకొని చూశాడు. దానిలో 'పొలిటికల్ సఫరర్సు' వాళ్లకు, గడచిన అర్ధ సంవత్సరంలోనూ, మంజూరు చేసిన భూములూ వగైరాలను గురించిన వివరాలను' వెంటనే తిరుగుటపాలో పంపమల ఉంది. శేఖరం నిర్ఘాంత పోయినాడు. ఆ కాగితం తనకు ఉదయాన హెడ్ గుమాస్తా అసలివ్వనే లేదు. వెంటనే డిస్ట్రిబ్యూషను రిజిష్టరు చూశాడు. ఆ కాగితం మీద వేసి ఉన్న నంబరు, తను ఉదయం తీసుకొన్నట్లు సంతకం పెట్టిన కాగితాల నంబర్ల తరువాతి నంబరు. ఇప్పుడర్థమయింది శేఖరానికి హెడ్ గుమాస్తా తనని చివాట్లు పెట్టటానికి చేసిన తంతు. నంబర్లకెదురుగా తను తీసుకొన్నట్లు సంతకం పెట్టిన తరువాత, వాటి క్రింద ఈ క్రొత్త కాగితపు నంబరు కూడా చేర్చాడు. ఇప్పుడీ సంగతి తను తాసీల్దారుతో చెప్పినా నమ్మడు. ఇంక చేసేదేముంది? హెడ్ గుమాస్తా అరుపులకు నోరు మూసుకొని పడి ఉండటమే.

వెంటనే తనసీట్లో కూర్చొని కాగితానికి జవాబు వ్రాయటం ఆరంభించాడు. ఆ కాగితాలు ఈ కాగితాలు చూసి జవాబు వ్రాసేటప్పటి గంటకు పైగా పట్టింది. ఈ లోగా తాసీల్దారు తన ఆఫీసులో చిర్రుబుర్రు మంటున్నాడు. నాలు గయిదుసార్లు పని అయిందేమో చూడమని జవానును పురమాయించాడు. ఆఫీసరు నెత్తిమీదకూర్చొని ఈ పని వెంటనే చెయ్యి అని అంటే ఆపని చేయ్యటం ఎంత ప్రాణాంతకమో శేఖరానికిప్పుడు తెలిసొచ్చింది.

చివరికి కాగితం పూర్తిచేసిపాడులో పెట్టి తాసీల్దారు గదిలోకి వెళ్లాడు.

తాసిల్దారొక్కసారి సింహంలాగర్జించాడు.

"మేమయ్యా, 'రిటరన్ ఆఫ్ పోస్టు కాగితం బల్లమీద పెట్టి అయిదు గంటలకే ఆఫీసునుంచి చెక్కేస్తే, ఈ పనంతా ఎవరు చేస్తారనుకొన్నావ్"

శేఖరం దిగజారి పోయినాడు. మొహం పాలిపోయింది.

"ఏదో పొరపాటయి పోయిందిసార్ ఈ సారికి క్షమించండి" అని తాసీల్దారును ప్రాధేయపడ్డాడు.

"మరొకసారిలా జరిగిందంటే, నీ ఉద్యోగం ఊడుతుంది. జాగ్రత్త" అని మందలించాడు తాసీల్దారు.

శేఖరం హెడ్ గుమాస్తా చేసిన కుట్రను బయట పెట్టలేదు. నమ్మకపోవటం అటుంచి, ఇంకా బాగా చివాట్లు పెడ్తాడేమోనని భయపడ్డాడు.

తాసీల్దారు సంతకం చేసిన తర్వాత కాగితాలు తీసుకొని అక్కడనుంచి బయటపడి ఆ అర్జంటు కాగితం టైపుకిచ్చి టైపు చేయించి హెడ్ గుమాస్తాచేత సంతకం చేయించి డిస్పాచ్ గుమాస్తాకు డిస్పాచ్ కిచ్చి, ఇంటిదారి పట్టాడు.

ఈ అవమానానికి శేఖరం బాగా క్రుంగిపోయినాడు. కాని ఆ ఉద్యోగం కాదని ఎక్కడికి పోగలడు? ఎవరిస్తారు మళ్లీ ఉద్యోగం? గుమాస్తా ఉద్యోగానికి దిగిన తర్వాత ఆఫీసరు ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక మిషమీద తిట్టక మానడు. అందుకభిమాన పడితే పొట్ట ఎలా గడుస్తుంది? ఆఫీసర్లకు, తాళం వేస్తారు, ఈ హెడ్ లెస్ గుమాస్తాలు. 'హెడ్ గుమాస్తా' లనటంకన్న, వాళ్లను హెడ్ లెస్' గుమాస్తాలని పిలుస్తే, సార్థకనామధేయు లవుతారు.

శేఖరానికి తను ఒకప్పుడు ఉబుసుపోకకు చదివిన రవీంద్రనాథ్ టాగూరు కథ మెదడులో మెదిలింది. అందులో రవీంద్రుడొక గుమాస్తా దురవస్థను వర్ణిస్తాడు. ఇంట్లో పిల్లవాడు జబ్బుగా ఉన్నాడుట, గుమాస్తా చేతిలో మందుకు కానీ లేదు. రాత్రంతా ఫైళ్లకట్టలు ముందు వేసుకూర్చొని తెల్లవారంగానే ఆ కట్టలతో ఆఫీసుకు వెళ్లి సాయంత్రందాకా పని చేస్తాడుట. ఇంతలో అతని అధికారి అతనిని ఒక ముఖ్యమైన కాగితానికి జవాబు వ్రాసి బంగళాకు పట్టుకు రమ్మంటాడు. జవాబు వ్రాసి ఆ ఫైలు బంగళాకు తీసుకుని వెళ్లేటప్పటికి చీకటి పడుతుంది. లోపల యింటిలోని పిల్లవాడు యెలా ఉన్నాడోనని బెంగ. ఒక ప్రక్క ఆఫీసరు పని చెయ్యక పోతా యేమంటాడోనని భయం. బంగళాకు వెళ్లితే, అధికారి అరగంట తర్వాతగాని దర్శనం యివ్వలేదు గుమాస్తాకు. తరవాత ఫైలు తిరగేసి గుమాస్తాని 'ఫూల్, యూస్, స్కౌండ్రల్' అని ఆంగ్లపద భాషాజాలమంతా ఉపయోగించి తిడతాడుట. అప్పటికీ ఆ గుమాస్తాలో చైతన్యం కలగలేదు. ఆ తిట్లన్నీ మౌనంగా భరించి ఇంటికి వెళతాడుట. ఇంటిదగ్గర భార్య భర్తకోసం ఆదుర్దాతో ఎదురుచూస్తూ ఉంటుంది. వుత్తచేతులతో మందూ, మాకూ


## నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఏ. &కం పెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.

లేకుండా వచ్చిన భర్తనుచూసి కోపం పట్టలేక భర్త నవమానానిస్తుంది. అప్పుడు భర్తకు తన స్థితి అర్థమయి, చైతన్యంవచ్చి, శరవేగంతో, అధికారి బంగళాకు వెళ్ళి, లోపల జొరబడి, సుఖంగా పడక కుర్చీలో ఆసీనుడయిన, అధికారికి, అంతకుముందు తనను తిట్టిన తిట్లన్ని వడ్డీతో అప్పగించి, అధికారిని చావచితకకొట్టి బయటపడ్తాడు. ఆ కథలో గుమాస్తాకు ఎంత ఓర్పున్నదో, అంత ఓర్పు ఆధారంగా తీసుకొని అధికార్లెలా గుమాస్తాలను బాధిస్తారో, రవీంద్రనాథ టాగూరు చక్కగా వివరింపగల్గారు.

శేఖరానికి తను చదివిన కథ కళ్లకు కట్టినట్టయి. కళ్లల్లో నీరు తిరిగింది.

కాలచక్రంలో రెండుమూడు సంవత్సరాలు గిర్రున తిరిగినయి. శేఖరంభార్య కాపురానికి వచ్చింది. శేఖరం తండ్రి ప్లీడరుగుమాస్తా చేస్తూ వృద్ధాప్యంలో ఇంక పని చేయలేక ఉద్యోగంనుండి విరమించాడు. తండ్రి, తల్లి, తన నాయనమ్మ, తన భార్య తనను పోషించుకోవాలి శేఖరం తనకొచ్చే స్వల్ప జీతంతో. జీతం యేమూలకీ చాలటం లేదు. నెల కిరవైరోజులు గడవటమే గష్టంగా ఉంది. తిండే గడవకపోతే. తన సంసారానికి గుడ్డ లెక్కడ నుంచి కొంటాడూ? తన ఆఫీసులో ప్రతి గుమాస్తా మూడు గంటలకు తప్పని సరిగా అల్పాహారశాలలకు వెళ్తారు. ఆ సమయంలో తన కడుపులో కాలుతూనే ఉంటుంది. ఖాళీ బాకీ జేబుతో కడుపెలా నిండుతుంది? అలాగే మాడుతున్న కడుపుతోనే పనిచేసుకుంటూపోతాడు.

ఈ మూడు సంవత్సరాలలోను ఆఫీసులో అనేక ఘోరాలు జరిగినయి. శేఖరానికి కళ్లు ఉండీలేనట్లు ప్రవర్తించాల్సివచ్చింది. కిరసనాయిల్ కంట్రోలు పెట్టినప్పుడు, కిరసనాయిల్ కోటా యిచ్చిన ప్రతి గ్రామంలో ప్రతి షాహుకారువద్ద కొట్టుకింత అని మామూళ్లు గుమాస్తాలు, తాసీల్దార్లు వసూలు చేసుకొన్నారు. కాఫీహోటళ్లకు పంచదార కోటా యిచ్చినందుకు నెలవారీ మామూలు అధికార్లకు ముట్టాల్సిందే యిప్పటికీ. ఎవరైనా శుభకార్యాలకు పంచదార కిరసనాయిలు కావాలని పెట్టుకుంటే, మామూలిస్తేనే గాని గుమాస్తా దగ్గరనుంచి కాయితం కదలదు. ఒక కాగితం విషయంలో లంచం తీసుకోటానికిగాని, ఇయ్యటానికిగాని ఆధారాలు లేనప్పుడు కూడా ఆ కాగితం విషయంలోనే డబ్బు చేసుకున్న మహామేధావులున్నారా ఆఫీసులో.

శేఖరం రెవెన్యూటెస్టు ప్యాసయిన తర్వాత ఎలాగో మరొక ఫిర్కాలో రెవెన్యూ ఇనస్పెక్టరుగా వేశారు. ఈ రెవెన్యూ ఇన్స్పెక్టరు ఉద్యోగం కూడా, తనకన్న జూనియర్లకందరికీ అయిన తర్వాతనే, తనకయింది. మరి అధికార్ల నాశ్రయించనివాళ్ల గతి అంతేగదా!

రెవెన్యూ ఇన్స్పెక్టరు ఉద్యోగంలో అతను ప్రజలలో నిజాయితీకి పేరుబడ్డాడు. పంటలు అంచనా వేసేటప్పుడు, తను స్వయంగా పొలంవెళ్లి చూసిగాని, ఆ అంచనా వెయ్యడు. ఇలా ఇతను కరణాలు వేసిన పంటల అంచనా తనిఖీకి బయలుదేరే టప్పటికి దొంగ కరణాలు బయటపడ్డారు. కొన్నికొన్ని మెట్టప్రాంతాలలో పైరే లేదని రిజష్టరులో వ్రాసియున్న చోట, యే మొక్కజొన్నో, కందులో, దివ్యంగా పైరు అగుతుండేవి. అది చూసి శేఖరం ఆశ్చర్యపోయేవాడు. రెండుమూడు సార్లు దెబ్బతిన్న తర్వాత కరణాలు తమ తప్పుడు అంచనాలు, దొంగ లెక్కలు మానారు. యే గ్రామంలో అతను పని ఉండి వెళ్లినా రాత్రికి తప్పకుండా ఇంటికి తిరిగి వచ్చేవాడు. అతను అనవసరంగా కరణాలను తనభోజనాల విషయంలో తిప్పలు పెట్టేవాడు కాదు. ఖర్మంచాలక కరణాల యింట్లో భోజనం చెయ్యాల్సివస్తే, భోజనపు ఖర్చు మరునాడు తన జవాను చేత కరణాలకి పంపించేవాడు. అప్పుడప్పుడు తాసీల్దారు అతను ఉన్న ఫిర్కాకు క్యాంపువచ్చి మూడు నాలుగు రోజులు మకాము వేసేవాడు. పాపము శేఖరం తాసీల్దారుకు ఎలాగో భోజనపు యేర్పాట్లు యే కరణంచేతనో చేయించి, తాసీల్దారు తిరిగివెళ్లిన తర్వాత, ఆయిన ఖర్చు బిల్లుచేయించి, తాసీల్దారుకు పంపేవాడు. ఆ బిల్లు చూసి తాసీల్దారు బిత్తరబోయేవాడు. ఇంతవరకెప్పుడూ క్యాంపు ఖర్చులకు బిల్లు పంపిన కరణాలని, ఇన్స్పెక్టరును, తాసీల్దార్లు ఎరగరు. కాని వారికి బిల్లు చెల్లించక తప్పేదికాదు. ఇన్స్పెక్టర్ల ద్వారా అప్పుడప్పుడు ముట్టే మామూళ్ళు, శేఖరంద్వారా యే తాసీల్దారుకు ముట్టలేదు. అందుకనే శేఖరం తాసీల్దార్ల ఆగ్రహానికి గురి అయినాడు. తాసీల్దార్ల చేతిలో ఉన్నాయి 'కాన్ఫిడెన్షియల్ ఫైల్సు.' వాటిలో శేఖరాన్ని గురించి 'చాలా అసమర్థుడని, పొగరుబోతనీ, సరిగా పని తెలియదనీ, ఉన్నతోద్యోగాలకు 'తగడని' ఇంకా యేమేమో చెడామడా వ్రాశారు. కాన్ఫిడెన్షియల్ ఫైల్సులో గుమాస్తాలపట్ల '*Intelligent*' అనే పదం యే భావంలో ఉపయోగిస్తారో, ఆ ఆఫీసర్లకే తెలియాలి.

కరణాల చిన్న చిన్న అలవెన్సులూ, వారి దొంగ లెక్కలూ చూస్తే, వారిపట్ల ప్రభుత్వవిధాన మేదో శేఖరానికర్థమయేది కాదు. అంత చిన్న అలవెన్సులతో అంటే షుమారు ఇరవైరూపాయలలోపు అలవెన్సులతో కరణాలు తమ జీవితాలను గడపాలంటే, ఆ గ్రామప్రజల సహాయం

(43-వ పేజీ చూడండి)



ఒకే సీనులో చూపడం ఇందుకు ఉదాహరణ.

పెండ్యాల నాగేశ్వరరావుగారి సంగీతం భావస్ఫోరకంగా ఉంది. వంత పాటలు, ముఖ్యంగా మాధవపెద్ది సత్యంగారి గానం కమ్మగా హృదయాహ్లాదకరంగా ఉన్నాయి. సౌండు, ఫొటోగ్రఫీ నిర్దుష్టంగా ఉన్నాయి. వరలక్ష్మి తన పాత్రను అర్థంచేసుకుని ప్రతిభావంతంగా నటించింది. రామగోపాల్ చిత్రానికి తలమానికంగా ఉన్నాడు. అతని నటన సహజంగా ఉన్నది. ఆ రెండు పాటలను పాడించకపోతే అతని పాత్ర ఇంకా రాణించేది. అతనికి మంచి భవిష్యత్తు ఉన్నట్లు ఈ చిత్రం నిరూపిస్తోంది. శివరాం మామూలు ధోరణిలోనే నటించాడు.

"దీక్ష" చిత్రంలో శృంగారానికే కాదు స్థానం లేనిది; చవకబారు హాస్యం కూడా బహిష్కరింపబడింది. అయితే సంభాషణల్లో అక్కడక్కడ సున్నితమైన హాస్యంలేకపోలేదు. మొత్తంమీద ఈ చిత్రం ఆర్థికంగా విజయం పొందుతుందనడానికి సందేహమక్కర్లేదు. ★

## సృష్టి - అనుకరణ

(40-వ పేజీ తరువాయి)

కళద్వారా ప్రజలను ఉత్తేజపరచినట్లయితే ఇటువంటి హేయమైన పరిస్థితి ఉండదు.

ఇది మార్చరాని పరిస్థితి అని చేతులు కట్టుకుకూర్చో నవసరంలేదు. పత్రికలు పూనుకుని ఆందోళన సాగించినట్టయితే ఈ పరిస్థితి త్వరలోనే మారుతుంది. సినిమా కళయొక్క వాస్తవాభివృద్ధిని గురించి ఎవరూ ఆందోళన చెందకుండా, దానియందు ఎవరికీ విశ్వాసం లేకుండా సినిమా కళ దానంతటఅదే ఒక సుముహూర్తాన పైకి రావటం ప్రారంభిస్తుందనుకోవటం పొరపాటు. అనేక రంగాలలోనుంచి సినిమాకళపై ఆదరం బయలుదేరి అది ఒక యథార్థ స్వరూపం తీసుకోవాలి. అప్పుడుగాని సరిఅయిన చిత్రాలు వెలువడవు. మన జాతినీ, జీవితాన్నీ, సంస్కృతినీ, ఆశయాలనూ ప్రతిబింబించే చిత్రాలు సాగిననాడు ప్రేక్షకులు సినిమాతారల కృత్రిమ సౌందర్యాన్ని ఆరాధించటం మాని సినిమాకళ సహాయంతో నూతనచైతన్యం సాధించగలుగుతారు. ★

## రాజు—పేద

బి. ఏ. సుబ్బారావు ప్రొడక్షన్సువారు 'రాజు - పేద' కథను తెలుగులో చిత్రంగా నిర్మిస్తున్నారు. ఈకథను భారతీయ సంప్రదాయాలకు అనుగుణంగా మారుస్తారని తెలుస్తున్నది. దర్శకత్వం బి. ఏ. సుబ్బారావుగారు నిర్వహిస్తారు. సంభాషణలు తాపీధర్మారావుగారు సమకూరుస్తారు. వాహినీ స్టూడియోలో షూటింగు జరుగుతుంది.

---

## ముక్కుకు సూటిగా పోతే

(19-వ పేజీ తరువాయి)

లేందే ఎలా జీవయాత్ర గడపగలరు? గ్రామప్రజలకు సహాయం చేస్తే ప్రభుత్వపు లెక్కలు సరిగా ఎలా తయారవుతయి? కాబట్టే ఈ అక్రమతంతంతా ప్రభుత్వమే చూసీ చూడనట్లూరుకొంటున్నదేమోనని శేఖర మభిప్రాయం.

మూడు సంవత్సరాలు రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ఉద్యోగం చేసిన తర్వాత తిరిగి శేఖరాన్ని ఆఫీసులో వేశారు. బాల్యస్నేహితు లెవరైనా కనుపిస్తే 'యేంరా, ఎంత సంపాయించేవు ఇన్‌స్పెక్టరు ఉద్యోగంలో?' అని అడిగేవారు. శేఖరానికేమీ జవాబు చెప్పడానికి తోచక "నీ మొహంలే" అనేసి తప్పించుకొనేవాడు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ఉద్యోగంలో అతనెంత కష్టపడి, న్యాయంగా పనిచేసినా, ఏవో లేనిపోని సాకులతో, తాసీల్దా రతని మీద ఛార్జీలు ఫ్రేముచేయించి, చివరికతని కదివరకు ఆరుసంవత్సరాలలోనూ వచ్చిన ఇంక్రిమెంట్లు ఊడగొట్టించాడు. కలెక్టరు కప్పీలు పెట్టుకొన్నా, శేఖరం మొర ఎవరూ వినలేదు.

ఇప్పుడు శేఖరం తను ప్రారంభంలో ఆరు సంవత్సరాలక్రితం యెంత జీతం తీసుకొంటున్నాడో, ఇప్పుడూ అంతే తీసుకొంటున్నాడు. అతననుకుంటూ ఉంటేవాడు 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కాని, అధికార్లలో పాతుకొనిపోయిన ఆ బానిసభావాలు, దోపిడీ విధానాలు ఇంకా నశించలేదు. అధికార్ల ప్రవర్తనలో మార్పు వచ్చి, ప్రజల సుఖంకోసమే తాము నౌకర్లగా నియమింపబడ్డామని తెలుసుకొన్ననాడే, దేశం బాగుపడుతుంది. అందాకా ముక్కుకి సూటిగాపోయే ఉద్యోగస్థులందరి గతీ అధోగతే' అని.

శేఖరం తన సంసారంలో, ఉద్యోగంలో, జీవచ్ఛవంలాగా ఈదుతున్నాడు. అతనికి ఉద్యోగంలో ప్రమోషనాశ మరి లేదు. మరి అతనికీ అంధకారంలోనుంచి విముక్తి యెప్పుడో? ★

## అత్తవారిచ్చిన కట్నం

(6-వ పేజీ తరువాయి)

'ఒరేయి, ఈ మూడు వేలు నీ దగ్గిరుంచు, తరువాత తీసుకుంటాను' అన్నాడు.

'ఎక్కడిదిరా ఈ డబ్బు?' అని అడిగాను.

'ఆ అమ్మాయిచ్చింది' అన్నాడు.

నవ్వాలో ఏడవాలో తెలియక

'ఆ పెళ్లికొడుకువి నువ్వేనా' అని అడిగాను.

'అవునురా, రాత్రి మెయిలుకు బిచాణా కట్టు. బొంబా యెళ్ళొద్దాం. యింక ఈ ఊళ్ళో ఉంటే బండారం బయటపడుతుంది." అన్నాడు.

ఆరి పిడుగా! అని ముక్కుమీద వేలేసుకున్నాను. ★

---

శేఖర్: "నేను వంటా, పనీపాటా, బాగా చేతైన పిల్లనే పెళ్లి చేసుకుంటాగాని, అందంగా ఉండాలనీ, సంగీతం వచ్చినదై ఉండాలనీ నాకేం పట్టింపులు లేవు."

రామం: "అలాగైతే మాఇంట్లో వంటలక్క వుంది. ఇష్టమైతే ఒకసారి వచ్చిచూడు."